19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 13 మే 2025


# బాధితుల సమస్యలకు పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పల్లె దవాఖానాతో..

# ప్రజల చెంతకు మెరుగైన వైద్యం..

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



చురకలు విలేకరి, రాయికల్, మే12 : పల్లె దవఖానాలతో ప్రజల చెంతకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అయోధ్య,అల్లీపూర్ గ్రామాల లో ఒక్కో గ్రామంలో 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అయోధ్య పల్లె దవాఖాన కు స్థలం ఇచ్చిన భూదాతలు ప్రభాకర్ రెడ్డి ,శ్రీరంగ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,వినోద్ రెడ్డిలను అభినందించి సన్మానించారు. అయోధ్య లో ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మంజూరైన 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా వైద్యుల సూచనల మేరకు ముందస్తుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ప్రజలకు వైద్య సేవలు అందిస్తేనే గుర్తింపు వస్తుందని చిన్నపిల్లలకు టీకాలు వేయించే విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. పల్లె దవాఖానా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల లోని మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హోదా రాష్ట్రం లోనే మొదట మనకు వచ్చిందని రూ.14 కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. జగిత్యాల జిల్లా కు 16 మంజూరు కాగా జగిత్యాల నియోజక వర్గం లో రాష్ట్రంలో ఎక్కడా

2లో

## ప్రజావాణి దరఖాస్తులను

# ప్రాధాన్యతతో పరిష్కరించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల

# పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

◆గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ
◆జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 12 : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో

2లో

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా 'ఊయల'

◆కలెక్టర్ పమేలా సత్పతి
◆కరీంనగర్ ఎంసీహెచ్ లో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభం




చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 12 : అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలను కునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన

2లో

## ఈఏపి సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** ఇటీవలే విడుదలైన ఈఏపి సెట్ ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన ఎం. మధు 1551 ర్యాంకు, అంకిత్ సాయి 3005, గోపిక హర్షిత 3156, వర్షిత్ 4518, సాకేత్ 5881, అభినవ్ 7606, సిద్దార్థ 8399, గ్లాడిస్ 11007, సన్నిధి 15167. రాము 15906 ర్యాంకు సాధించగా వీరిని సోమవారం అల్ఫోర్స్ కళాశాల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈఏపిసెట్ ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు.

## పల్లె దవాఖానాతో.. ప్రజల చెంతకు మెరుగైన వైద్యం..

**మొదటి పేజీ తరువాయి...**లేని విధంగా 14 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి ప్రమోద్,ఉప వైద్యాధి కారి శ్రీనివాస్,ఎంపీడీవో చిరంజీవి, మండల పంచాయతీ అధికారి సుష్మా, సింగిల్ విండో చైర్మన్‌లు రాజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, రాజ లింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మోకీద్, నాయకులు గన్నె రాజిరెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గంద్ర రమాదేవి, అచ్యుత రావు,మాజీ సర్పంచ్ లు జీవన్ రెడ్డి,కొండల్ రెడ్డి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**మొదటి పేజీ తరువాయి...**పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## నిర్లక్ష్యపు శిశువులకు అండగా 'ఊయల'

**మొదటి పేజీ తరువాయి...**వదిలే యడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

## బెస్ట్ జర్నలిస్ట్ జాతీయ అవార్డు 2025 అందుకున్న జంజర్ల రమేష్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంనకు చెందిన జంజర్ల రమేష్ తక్కువ కాల వ్యవధిలో తెలుగు వార్త ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు. తెలుగు వార్త పొలిటిషన్స్ మరియు బ్రాడ్ కాస్టింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్రూపు చైర్మన్ డాక్టర్ ఎస్ కె జలీల్ మరియు సబ్ ఎడిటర్ మల్లాడి ప్రసాదరావు, జిల్లా ఇంచార్జీ నర్సింగరావు, పలువురు పత్రిక విలేకరులు ప్రశంసించారు.

# కమనీయం రమనీయం శ్రీవేంకటేశ్వరుడి కళ్యాణం

**-స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**
**-ఆలయంలో భక్తులకు మహాఅన్న ప్రసాదం ప్రసాదం ఏర్పాటు**
**-వైభవంగా సాగుతున్న శ్రీ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 12 :** మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ఎంతో ప్రసిద్ధి గాంచిన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో సోమవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కన్నుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు,గోవర్ధనగిరి మనోహరాచార్యులు,శేషం మధుసూదనా చార్యులు, బన్నీ స్వామి,శేషం నరసింహ చార్యులు,శేషం శ్రీనివాసచార్యులు,శేషం సుధీర్ చార్యులు,శేషం నవీన్ చార్యులు ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ప్రతిమలను పూలమాల లతో అందంగా అలంకరించి కల్యాణా నికి ముస్తాబు చేశారు. ఎదుర్కోలు కార్యక్రమం అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణం వేడుక శాస్త్రోక్తంగా సాగింది. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈనెల 15న శకటోత్సవం(ఆలయం చుట్టూ బండ్లు తిరుగుట),16న శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. అనంతరం భక్తులకు ఆలయ అధికారులు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొమురవెల్లి కిషన్ సుజాత దంపతులు భక్తులకు 5వేల మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ డైరెక్టర్లు పూల లచ్చిరెడ్డి,గందే రాజయ్య, ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్, జీల సంపత్ యాదవ్,బూర వీరేశం, ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మాజీఆలయ చైర్మన్ గందే సంపత్, భక్తులు ఉషా పరందాములు, చంద బోయిన రాజు యాదవ్,శ్రీహరి చారి,దాసరి శ్రీనివాస్,రెడ్డి మల్లేశం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** ఈనెల 14న కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను విజయ వంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి పిలుపు నిచ్చారు. సోమవారం జగిత్యాల లోని ఆర్డీవో చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతన పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహా సభల కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదన కుమార స్వామి మాట్లాడుతూ ఈనెల 14 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో ఈ మహా సభలు జరుగుతాయని అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నలు మూలల నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యా వంతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై బహిరంగ సభలో వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి లు ప్రసంగిస్తారని ఆయన వివరించారు. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, హక్కుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన వివరించారు. మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ల ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పీస్ కమిటీ, దేశ వ్యాప్త మేధావుల కమిటీ శాంతి చర్చలకై కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లు చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామని బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో వెల్లడించారని ప్రజలు హర్షధ్వానాలతో జై కొట్టారని సూచించారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే సమయంలో కరీంనగర్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, ఉపాధ్యక్షులు నార వినోద్, కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మణ్, కడ రాజన్న, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, టిఫిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చెట్టి రాజేశ్వర్, ముంజాల సత్తయ్య గౌడ్, కొప్పుల శంకర్, నారపాక నర్సన్న, గంగరాజు, నార పాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 12 :** కరీంనగర్‌లోని జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీలో నిర్వహిం చిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వ హించడం జరిగిందని,పాల్గొన్న గెలు పొందిన క్రీడాకారులకు నగదు బహు మతితో పాటు మెమొంటోలు అందజే యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఎంపిడిఓ చంద్రశేఖర్ ఒక్కడే..!

**-బాధ్యతను మరిచిన అధికారులు,ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (12) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారం జఠిల మవుతుంది. అదికారులు ఉంటరో లేదో అనే సందేహం తో మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమనికి రావటం లేదో ననే సందేహం తో గత కోన్ని వారల నుండి ప్రజావాణి కార్యక్రమం లో మండల తహశీల్దార్ ప్రసాద్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యలయంలో ప్రజావాణి కి హజరు కాగ ఇబ్రహింపట్నం మండలంలో మొక్కుబడిగా ప్రజావాణి కార్యక్రమం సాగుతోంది.ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హజరు కావాల్సి ఉండగా ఎంపిడివో సాంబరి చంద్రశేఖర్ మాత్రమే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.విధ్యశాఖ, ఐకెపి, విధ్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ లనుండి దాదాపు ఉదయం 11 గంటకు సైతం హజరు కాలేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం తహసీల్ కార్యలయాలలో 10 గంటల 30నిమిషాలకు మెదలుకోని మధ్యాహ్నాం 1 గంట వరకు సమస్యల పరిషారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో దరకాస్తు ఇస్తే తమ సమస్యలు పరిష్కరించబడుతాయని జిల్లా స్థాయి అదికారులు తెలపగా ఇబ్రహింపట్నం మండలం లో అందుకు భిన్నంగా అధికారుల తిరు మారింది. ఎదిఏమైనా మండల ప్రజలు సమస్యల పరిష్కారాని కి ఎంతో ఆశతో ప్రజావాణికి వచ్చి ఆర్జీలు పెట్టుకుంటే వారికి నిరాశే మిగులుతుంది. ఉన్నతాధికారులు స్పందించి అన్ని శాఖాల మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్య క్రమానికి హజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ములరాంపుర్ శివాలయ వార్షిక ఉత్సవం

**-ఆలయ ప్రాంగణంలో శాంతి హెూమం**
**-అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాధం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్ గ్రామంలో సోమవారం శివలయ వార్షికోత్సవం ఘణంగా జరిగింది. ఈసందర్భంగా గోదవరి నది ఒడ్డున్న ఉన్న అలయం లో విగ్రహాలకు అర్చకులు ఓంకార్ శర్మ అధ్వర్యంలో పంచామృత అభిషేకాలు చేసి, అలయప్రాంగణ లో హెూమం కార్యక్రమం నిర్వహించారు. అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాధ వితరణ చేశారు. భక్తులు అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. అలయ ప్రాంగణంలో జాతర జరిగింది. ఈకార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కల పెద్ద రెడ్డి,కట్కాం తిరుపతి,పందిరి నర్సయ్య, కోటే రాకేష్,నీలిలచ్చయ్య,నల్ల రాజేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వినిత్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 12 :** పట్టణంలోని తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కిషోర్ అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఇండియన్ టైగర్స్ యూత్ ఐ టి వై సభ్యుడు, ఐసిఐసి బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న నడికూడ వినిత్ని సంప్రదించగా వినిత్ వెంటనే స్పందించి మెట్ పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.వినిత్ సమయంతో సంబంధం లేకుండా రక్తం ఎప్పుడు అవసరం అయిన ఇయ్యడానికి సిద్ధంగా ఉంటాడు, తను రక్తం ఇచ్చి 4 నెలల సమయం అయ్యిందని ఎవరికైనా రక్తం అవసరం అయితే ఫోన్ చెయ్యమని అంటూ ఉంటాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన నడికూడ వినిత్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇండియన్ టైగర్స్ యూత్ (ఐ టి వైసభ్యులు, ఐ సి ఐ సి బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి



**చురకలు విలేకరి, రాయికల్, మే12 :** నిస్వార్ధంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో మెమొంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్, బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్‌నర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూరు గ్రామంలో కళాశక్తి గోధూరు వారి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉన్న బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచి ఘనంగా బుద్ద పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సినీ నటులు గోధూరు మురళి, మాజీ ఎంపీపీ జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, విడిసి అధ్యక్షులు ఎడపల్లి స్వామి, ఐజెయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బురం సంజీవ్, బండి రాజేష్, ఇంద్రాల గంగాధర్, రాజేందర్, బురం నారాయణ, తెలుకంటి గంగాధర్, నర్సయ్య, కోటగిరి క్రాంతికుమార్, రొయ్యల సత్యం,బురం మురళి, కాంప్లెక్స్ స్కూల్ సమ్మర్ క్యాంప్ ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాక్ ఇన్ ఇంటర్వ్యూ



**చురకలు విలేకరి జగిత్యాల మే (12) :** జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఒప్పంద ప్రాతిపదికన బస్తీ దవాఖాన వైద్యాధికారి 02 పోస్టుల భర్తీ కొరకు యం బి బి ఎస్ అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రమోద్ కుమార్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ లోని కార్యాలయం, రూమ్ నెంబర్ 226, 2వ అంతస్తు, సమీకృత ఎజిల్లా కార్యాలయాల సముదాయంలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో తేది 15-05-2025 న ఉ. 10.30 గం.ల నుండి ఉ. 11.30 వరకు హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు : ఏఎంసి చైర్పర్సన్ గోపిక రెడ్డి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం కొత్తపేట, గుళ్లకోట,పాతగుడూర్,రాజరాం పల్లి,గొడిశెలపేట గ్రామాలలో ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సోమవారం సందర్శించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయ కుండా రైతలకు ఎలాంటి ఇబ్బం దులు కలిగించవద్దని,కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంటనే మిల్లు లకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,సంజీవ్, సత్యనారాయణ,పోలోజు శ్రీనివాస్, శ్రావణ్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు , తదితరు లు పాల్గొన్నారు.

### పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

# 5వ మహాసభలను విజయ వంతం చేయండి

**-కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి**

**-పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి**

**చురకలు విలేకరి జగిత్యాల మే (12) :** ఈనెల 14న కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను విజయ వంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి పిలుపు నిచ్చారు.సోమవారం జగిత్యాల లోని ఆర్డీవో చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతన పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహా సభల కరపత్రం ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదన కుమార స్వామి మాట్లాడుతూ ఈనెల 14 బుధవారం ఉదయం10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో ఈ మహా సభలు జరుగుతా యని అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నలు మూలల నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యా వంతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై బహిరంగ సభలో వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామిలు ప్రసంగిసా ్తరని ఆయన వివరించారు.గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామ్య వాదులు,హక్కుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన వివరించారు. మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ల ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని పీస్ కమిటీ, దేశ వ్యాప్త మేధావుల కమిటీ శాంతి చర్చలకై కృషి చేస్తుందన్నారు.రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లు చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామని బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో వెల్లడించారని ప్రజలు హర్షధ్వానాలతో జై కొట్టారని సూచించారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే సమయంలో కరీంనగర్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను నిర్వహి స్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, ఉపాధ్యక్షులు నార వినోద్, కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మణ్, కడ రాజన్న, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, టిఫిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చెట్టి రాజేశ్వర్, ముంజాల సత్తయ్య గౌడ్, కొప్పుల శంకర్, నారపాక నర్సన్న, గంగరాజు, నార పాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు ఆదర్శం నర్సులు




**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోగులను అమ్మలా,సోదరిలా ఆదు కుంటూ ఆరోగ్య వారథులుగా నర్సులు సేవలందిస్తున్నారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్రం ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్,ఆర్.ఎం.పి., పి.ఎం.పి. అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపరెండేంట్ డాక్టర్ సుమన్,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ పి.కళావతి ,డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్ ఏ.విజయమ్మ,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ లు కే.కమల,బి.అనిత, సుభాషిణి లను, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రోగ్రాం మేల్ నర్సులు దరున్ సింగ్ ,శివ కుమార్ లను ఉత్తమ సేవా పురస్కారాలను సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,సామాజిక సేవకుడు జి.రాజా గోపాల్ చారిలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వేత నాలు కొత్త పీ ఆర్.సి.లో 50 శాతం ఫిట్మెంట్తో స్థిరీకరణ చేయాలని, నర్సింగ్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలని, రిస్క్,తదితర భత్యాలు పెంచాలని పీ ఆర్.సి.చైర్మన్ను కోరామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, సామాజిక సేవకుడు రాజ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు,డాక్టర్లు,నర్సింగ్ అధికారులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

**-పరీక్షల నిర్వహణ పై పునరాలోచన చేయాలి**

**-పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

**-మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యా ర్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని మాజీ జడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. డిగ్రీ విద్యార్థులు, యాజమాన్యం సమస్యలు దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారం చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం కలెక్టరెట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్. లతను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా వసంత మాట్లాడుతూ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు, యాజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కళాశాల కు సంబంధించిన 6వ సెమిస్టరు పరీక్షల నిర్వహణపై తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ నెల 14 నుంచి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం, నేటికీ హాల్ టికెట్ లు రాక ఇబ్బందులు ఎదుర్కోవడం తో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నరన్నారు. యూనివర్సిటి వైస్ ఛాన్స్ లర్ మొండి ప్రవర్తన కారణంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడిందనే ప్రచారం సాగుతుందన్నారు. ఇలాంటి వైఖరి సరికాదని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోయి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలో వైస్ ఛాన్స్ లర్ విఫలం అయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం సైతం మొండి వైఖరి విధానం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కు పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు, విద్యార్థుల పరీక్ష ల నిర్వహణపై పునః పరిశీలన చేయాలని కోరారు. ప్రభుత్వం, యూనివార్సిటీ అధికారులు తమ పంతం నెగ్గించుకునేందుకు యాజమాన్యం లను బెదిరించడం, విద్యార్థులని ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. యాజమాన్యం, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉండి, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉంటామని వసంత స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించిన జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తో ఫోన్ లో మాట్లాడగా, ప్రభుత్వం నిర్ణయం అని దీనికి యూనివర్సిటీ తరుపున చేసేది ఏమి లేదని పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలని వసంత విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్, అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, రాయకల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ శ్రీధర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్, రిజ్వాన్, హరీష్, ప్రణయ్, ప్రతాప్, భగవాన్, సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, మే12 :** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, అల్లీపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ దుబాయ్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,ఎంబారి వెంకటేష్,సోమ వెంకటేష్,దిండిగాల రామస్వామి, మాద నారాయణ,సుందరగిరి మురళి,దుంపల నర్సారెడ్డి, సుందరగిరి రాములు,సుందరగిరి సుమన్,అశోక్, రాజు తదితరులున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** ఈ నెల 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలనీ ఎఐయూటిసీ రాష్ట్ర నాయకులు సమ్మయ్య కోరారు. సోమవారం జగిత్యాలలో సమ్మె పోస్టర్ ను నాయకులతో కలిసి సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి నాయకులు సమయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె లో అసంఘటిత,సంఘటిత రంగం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టీ యూ సి జిల్లా కార్యదర్శి ఎం డీ. ముక్రమ్, సాయిశ్వరి, వెన్న మహేష్, ఎం. కిరణ్, సుమలత, వనిత, మమత, ఏ ఐవై ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సల్యులు బోనగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్న వచ్చేయి లఘు చిత్రాన్ని ఆవిష్కరించిన డిఈఓ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** కృష్ణ చైతన్య ట్యూన్స్ యు ట్యూబ్ చానెల్ వారు నిర్మించిన అక్కినపెల్లి సతీష్ దర్శకత్వం వహించిన నాన్న వచ్చేయి లఘు చిత్ర పోస్టర్, చిత్రాన్ని సోమవారం జిల్లా విద్యాధికారి కె.రాము విడుదల చేశారు.ఆటల కోసం చదువును, చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదు పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యం.ఈ షార్ట్ ఫిలిం ప్రాథమిక పాఠశాల ఆలూరు మండల రాయికల్ విద్యార్థులు నటించగా ఆ పాఠశాల నందు చిత్రీకరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## మందుబాబుకు రెండు రోజుల జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఇటీవలే ఆంధ్రప్రదేశ్ కు చెందిన మాచమారు కొండయ్య అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. సోమవారం మాచనూరు కొండయ్యను పోలీసులు కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి కరుణాకర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన కొండయ్యకు రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నపడటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అజాగ్రత్త చర్యల వలన ఇతరుల ప్రాణాలు పోవడానికి బాధ్యులు అవుతున్నారని, వాహనదారులందరూ తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

# రైతుల శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం

**-సొసైటీ ద్వారా 68393.4 వరి ధాన్యం కొనుగోలు**

**-పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** రైతుల శ్రేయస్సు కే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని అలాగే కమాన్పూర్ వ్యవసాయ సహకార సంఘం ద్వారా 768 మంది రైతుల కు చెందిన 68,393.4 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో నాగారం 47 మంది రైతుల 4280.8 క్వింటాళ్లు గుండారం 105 మంది రైతుల 8600 జూలపల్లి 75 మంది రైతుల 6410/4 క్వింటాళ్లు గొల్లపల్లి 55 మంది రైతుల 4500క్వింటాళ్లు సిద్ధి పల్లె 55 మంది రైతుల 5311.6 రొంపికుంటలో 42 మంది రైతుల 4660.6 పెంచికలపేట లో 84 మంది రైతుల 6000 క్వింటాళ్లు, కల్వచర్లలో 63 మంది రైతుల 7900 కింటాలు సుందిళ్లలో 91 మంది రైతుల 7000 కింటాలు పన్నూరులో 73 మంది రైతుల 6000 కింటలు చందనాపూర్ లో 50 మంది రైతుల 4,000 క్వింటాళ్లు నాగేపల్లిలో 28 మంది రైతుల 3730 క్వింటాళ్లు ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రైతుల చేసుకొరి ప్రభుత్వం నేరుగా బ్యాంకుల ద్వారా రైతులకు డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ వర్షాలు కురిసి తడిసిన ధాన్యం ఉన్న కొనుగోలు చేయడం జరిగింది. రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఇది రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికులకు ఘన సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** సింగరేణి సంస్థ ఆర్ జి 2 లో పదవీ విరమణ పొందిన నాచగోని దశరథం గౌడ్ మరియు సమ్మయ్యలను ఐఎన్టీయూసీ నాయకులు కార్మికులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఏరియా వర్క్ షాప్ ఆర్జీ టు నందు ఇటీవలే మెడికల్ ఇన్వాల్యుయేషన్ అయినటువంటి జాయింట్ జనరల్ సెక్రెటరీ దశరథం గౌడ్ ని అలాగే సమ్మన్న ని ఐఎన్టియుసి ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రీజన్ జనరల్ సెక్రెటరీ అక్రమ్ మరియు వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ వంగ సురేష్ గౌడ్ మరియు నాయకులు కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్టిటూ ఏరియా వర్క్ షాప్ లో సీనియర్ ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తు మెడికల్ అన్ ఫీట్ అయినా ఆరెల్లి సమ్మయ్య గౌడ్ మరియు నాచగోని దశరథం గౌడ్‌ను సెక్షన్‌లో పనిచేస్తున్న తోటి సిబ్బంది సన్మానం చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఏజీఎం ఎర్రన్న వర్క్‌షాప్ అలాగే సెక్షన్ ఇంజనీర్ సంజీవ్ అతిథులుగా పాల్గొని సన్మానం చేయడం జరిగింది. అక్రమ్ వంగ సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా ఆకుల శశి కుమార్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల అధ్యక్షునిగా ఆకుల శశికుమార్ ని నియమితులయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి స్థానిక పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాల యంలో నియామక పత్రాన్ని అంద జేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గతంలో అనేక విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్న ఆకుల శశి కుమార్ ఏబీవీపీ కళాశాల అధ్యక్షునిగా,8వ కాలనీ ఏబీవీపీ



కార్యదర్శి గా,మంథని నియోజకవర్గ కన్వీనర్ గా,ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా, బిజేవైఎంజిల్లా ఉపద్యక్షుని గా,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేయడం జరిగిందన్నారు.తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య కి,జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి కి,జిల్లా ఇంచార్జి ఎర్రబెల్లి రఘునాథ్ కి, ఎస్ సి మోర్చా జాతీయ కార్యదర్శి,ఎస్.కుమార్ కి,రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యా రాణి కి,బీజేపీ రాష్ట్ర నాయకులు మెరుగు హన్మంత్ గౌడ్ కి,బల్మూరి వనిత కి,బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు కి,కోమల్ల మహేష్ కి కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** మంథని కి చెందిన తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు రాయి ప్రకాష్ కూతురి వివాహా విషయం తెలుసుకున్న మిత్రులు ఒక్కటై సోమవారం ప్రకాష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాల్య మిత్రులంత ప్రకాష్ కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుని కూతురి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.58 వేల రూపాయలను పోగుచేసి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసిన బాల్య మిత్రులకు రాయి ప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు దుమ్మని లక్ష్మణ్, నీలం రమేష్, కొంతం అనిల్, బండ మొగిలి, ఆర్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రేమాభిమానాలు చూరగొన్న ఎర్రన్న



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** కార్మికుల ప్రేమాభిమానాలు చూడగొన్న వ్యక్తి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికుల సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.జిఎం కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి వర్క్ షాప్ మాజీ ఫిట్ సెక్రటరీ దాస్యం సురేందర్ బుద్ధార్తి బాబు రఘు, శ్రీకాంత్ తదితరులు సన్మానించారు.

## కార్మికుల పక్షపాతి ఎర్రన్న



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలు నిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికుల సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

## అక్కేం చంద్రం కుటుంబాన్ని పరామర్శించిన అధ్యక్షులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన అసిస్టెంట్ లైన్ మెన్ అక్కేం చెంద్రం మంగళవారం అనారోగ్యం తో మరణించారు, ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మెండే. శ్రీనివాస్ యాదవ్ బిసి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అదికార ప్రతినిధి బండారి బల్ రెడ్డి యాదవ సంఘం ప్రతినిధి బోల్లు భూమయ్య యాదవ్‌లు వారి ఇంటికి వెళ్లి అక్కేం చెంద్రం పెద్ద కుమారుడు ముకేశ్ యాదవ్.చిన్న కుమారుడు శ్రవణ్ యాదవ్ అతని భామర్ది సీనియర్ ఆంధ్రజ్యోతి విలేకరి మైలారం యాదవ్‌లను పరమర్శించారు,ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని యాదవ సంగం అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో కొనసాగుతున్న లవ్ జిహాద్

**-వితంతు మహిళల ఆస్తిని కాజేసిన కొందరు**
**-త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం**
**-బిజెపి మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి**



**చురకలు విలేకరి,ఎల్లారెడ్డిపేట మే 12 :** ఎల్లారెడ్డిపేట మండలంలో లవ్ జిహాది పేరిట హిందూ యువతులను, వివాహితలను మాయ మాటలతో లొంగదీసుకుంటూ హిందువుల జీవితా లను నాశనం చేస్తున్నారని బిజెపి మాజీ మండలఅధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆరోపించారు.సోమవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ముస్లిం యువకులు హిందూ మతానికి చెందిన యువతులను,వివాహితులను మాయ మాటలతో పేరుతోనమ్మించి వారి యొక్క జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అదేవిధంగా వారి ఆస్తులను కాజేసి దాంతో పబ్బం గడుపు తున్నారని పేర్కొన్నారు. వారి వెనక ఉన్న కొన్ని రాజకీయ, వివిధ వర్గాల వ్యక్తుల శక్తులను త్వరలోనే బయట పెట్టడం జరుగుతుందని వారు కాజేసిన ఆస్తిని మొత్తం వెనక్కి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. అమాయకుల కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే వారి పూర్తి వివరాలను మీడియా ముందు ప్రవేశపెట్టి వెల్లడించడం జరుగుతుందని స్పష్టం చేశారు. హిందువుల తల్లిదండ్రులు పిల్లలను కాపాడుకునే బాధ్యత మనపైన ఉందని ఏమాత్రం అనుమానం వచ్చిన బిజెపి పార్టీ నాయకులకు తెలుపాలని వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# పచ్చని చెట్టు తొలగించిన వ్యక్తికి రూ.3 వేల జరిమానా

**-ఈవో ప్రవీణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 12 :** చెట్లను అనుమతి లేకుండా తొలగిస్తే కఠిన చర్యలు తీసుకోబడ తాయని అదేవిధంగా జరిమానా విధిం చడం జరుగుతుందని ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆదివారం ఓ ఇంటి యజమాని చెట్టును తొలగించినందుకు రూ. 3000 జరిమానా విధించడం జరిగిందని తమ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించి పర్యవేక్షించడం జరిగిందని పేర్కొన్నారు.కాగా ఇంటి నిర్మాణం చేపడుతున్న సంతోష్ మాట్లాడుతూ తనకున్న ఖాళీ స్థలంలో ఇల్లును చట్టపరంగా నిర్మాణం చేసుకుంటున్నానని తనకున్న ఖాళీ జాగా రెండు వంతులకు పైగా రోడ్డుకు పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం అవుతున్న ఇంటి జాగాలో తుమ్మ చెట్టు ఉండడంతో పిల్లర్స్ కు వాటర్ పట్టడం మూలాన వైర్లకు తగిలి షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశంతో ఆ చెట్టును తొలగించడం జరిగిందని తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్



**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్ మే 12 :** నగరంలోని 11 వ డివిజన్ గౌతమ్ నగర్ లో సుడా నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖు స్థాపన చేశారు.స్థానికమాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న మరియు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లి నరేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ పనులు చేపట్ట డం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నా రు.పద్మనగర్ బైపాస్ రోడ్డకు సమీపం లో ఉన్న ఈకాలనీలో వర్షాకాలం వస్తే ముంపుకు గురై బురదమయంగా నడువలేకుండా తయారవుతుందని ఇండ్లలోకి నీరు చేరడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల లింగన్న, వడ్లకొండ సంపత్, చంద్రయ్య, అంజయ్య, మున్నక్క, విజయ, డీఈ రాజేంద్ర ప్రసాద్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కేకే మహేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు, అక్కడ తీర్థప్రసాదాలను స్వీకరించారు .అల్మాస్పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహో త్సవాన్ని సిద్ధోగం మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.ఈ కార్యక్ర మానికి రావలసిందిగా గౌడ సంఘం ప్రతినిధులు ఆహ్వానపత్రిక అందజేయ గా మహేందర్ రెడ్డి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని పని ఒత్తడుల వల్ల సోమవారమే దర్శించుకున్నారు.ఆయన వెంట గౌడ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు,ఘణంగా బోనాల



పండుగ అల్మోష్ పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పుట్టకు దని పోయుట,గౌడ సంఘం మహిళలు ఇంటికో బోనం చొప్పున బోనం ఎత్తుకొని పోచమ్మ బోనాల పండుగ కన్నుల పండుగ నిర్వహించారు, పోచమ్మ తల్లికి నల్ల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లంద వద్దకు ఊరేగింపుగా వెళ్లారు.గౌడ సంగం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం ఎత్తి ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పు చప్పుల్లతో శివసత్తుల పూనకాల మధ్య పోతరాజుల విన్యాసాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పుట్ట బంగారం తెచ్చుట మైలపోలు తీసే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పదోన్నతితో విధుల పట్ల బాధ్యతలు కూడా పెరుగుతాయి

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** పదోన్నతులతో విధుల పట్ల మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# మృతుని అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె కు చెందిన దొరిశెట్టి నిక్షిత్ (17) ఆంజనేయ స్వామి మాలలో ఉండి ఆదివారం రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా సోమవారం ఉదయం జరిగిన అంత్యక్రియ ల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివా రం మధ్యాహ్నం మినరల్ వాట ర్ కోసం శాఖాపూర్ కు బైక్ పై వెళ్లగా రోడ్డు ప్రమాదంలో నిక్షిత్ మృతి చెందిన విషయం తెలిసిం దే, అంతిమ యాత్ర అనంతరం వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి మృతుని కుటుంబాన్ని ఓదార్చిమనోధైర్యంకల్పించారు.విప్ అడ్లూరి తోపాటుపలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంజన్న ఆలయంలో అన్నప్రసాద వితరణ

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో వైశాఖపౌర్ణమి పురస్కరించు కొని సోమవారం గంద్ర శ్రీకాంత్ రావు ఆధ్వర్యం లో నిర్వహించిన అన్నప్రసాద వితరణలోప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్కుమార్ పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అడ్లూరి కి తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ కాంగ్రెస్ నాయకులు,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 12 :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం వంటి వివిధ ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియను తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ నగరపాలక పరిధిలోని ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లాగిన్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గ్రౌండింగ్ పూర్తి చేసి బ్యాంకర్లకు పంపించాలన్నారు. లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. రుణాల మంజూరులో దివ్యాంగులకు,ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలు పొందని పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు .అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కొందరు యజమానులు నివాసయోగ్యానికి అనుమతి పొందిన భవనాలను వాణిజ్య దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి కమర్షియల్ గా కన్వర్ట్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని తెలిపారు.కొత్తగా మంజూరైన భవనాలకు స్థల ఎంపికను పోతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భం గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రజావాణి కి మొత్తం 264 దరఖాస్తు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**-చైర్మన్‌తో పాటు ఏడుగురు డైరెక్టర్ల నియామకం**
**-నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 12 :** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ డైరెక్టర్లతో దేవాదాయ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ, ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ లు సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చోల్లేటి శంకరయ్యను డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి ప్రతిపాదించగా మిగతా డైరెక్టర్లు బలపరిచారు.డైరెక్టర్లుగా అర్చకులు శేషం నరసింహచార్యులు,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,జీల సంపత్ యాదవ్,ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్,బూర వీరేశంలు నియామక మయ్యారు. ఉత్సవ కమిటీగా గతంలో నియామకమైన ఈ కమిటీలో కొత్తగా జీల సంపత్ యాదవ్ కు డైరెక్టర్ గా అవకాశం కల్పించారు. తోటపల్లికి చెందిన బంక గట్టుమల్లు యాదవ్ స్థానంలో సంపత్ యాదవ్‌కు అవకాశం కల్పించారు.ఈ కమిటీ సంవత్సరం పాటు అమలులో ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు .హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆలయ కమిటీకి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలయాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వారికి సూచించారు.తాత్కాలిక కమిటీ నుండి పూర్తిస్థాయి కమిటీకి అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం,ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం, ఆలయానికి భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవడం తమ లక్ష్యంగా పనిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, చిట్టుమల్ల రవీందర్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఓరుగంటి భారతీదేవి,కాటం సంపత్ రెడ్డి,మహమ్మద్ కుదుపుద్దిన్, ఎనగందుల లక్ష్మణ్,వంగర మల్లేశం, పోటు మల్లారెడ్డి,బోయిని వేణుగోపాల్, నరసింహారెడ్డి,పోలు శ్రీనివాస్,కక్కెర్ల వెంకటేశం,గంధం నరసయ్య, జీల చంద్రమౌళి ,ఎనగందుల శివకుమార్, ఆవుల నారాయణ,కొమ్ము సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**-బైక్‌ను ఢీకొట్టిన కారు... వ్య క్తితో పాటు చిన్నారి మృతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్వడలో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన పాదం మల్లేశం అతని సోదరుడు శేఖర్ కూతురు వితన్వికి(18 నెలలు) చాకెట్లు కొనివ్వడానికి తమ ఇంటి నుండి దుకాణానికి పల్సర్ బైక్ బయలుదేరగా అతివేగంగా వచ్చిన కారు బైకన్ను ఢీకొట్టడంతోవారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. మల్లేశం, వితన్వి మృతితో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.



## గ్రామ సమస్యలపై యువత ముందడుగు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 12 :** మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామ యువకులు వారి గ్రామ సమస్యలపై ముందడుగు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు చుట్టూ పక్కల గ్రామాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం జగ్గాసాగర్ గ్రామంలో విద్యుత్ సెక్షన్ ఆఫీస్ ను మంజూరు చేయాలని పుల్ల వెంకటేష్,ముదం అనిల్ అనే యువత సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కరెంట్ మీటర్ల కోసం పట్టణానికి వెళ్ళడం ఇబ్బందిగా ఉందని విద్యుత్ వినియోగదారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తమ గ్రామానికి విద్యుత్ సెక్షన్ మంజూరు చేయాలని యువత కోరారు.వారిని గ్రామస్తులు పలువురు అభినందించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 12 :** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని సోమవారం సంఘం నాయకులతో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆవిష్కరించారు. గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 12 :** ఇటీవలే మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చెర్లపల్లి ఆనంద్ గౌడ్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనంద్ గౌడ్ భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, బద్దం లక్ష్మా రెడ్డి, బోద లక్ష్మణ్, ఏలేటి రామ్ రెడ్డి, ఓజ్జెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ఓగులపు శేఖర్, బక్కూరి రమేష్, రాంపల్లి జగన్, ద్యావని సత్యనారాయణ, రమణ, అనిరుధ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 12 :** మెట్ పల్లి సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా ఇటీవలే నియమితులైన చర్లపల్లి ఆనంద్ గౌడ్ ను టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అభినందించారు.ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ను ఆయన శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఓజ్జెల శ్రీనివాస్, నాయకులు ఖుతుబోద్దీన్ పాష, అందె మారుతి, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, పరశురాం, మొగిలి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 12 :** విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం చేపట్టామని వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. 2024 జూన్ 17న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇప్పటి వరకు విద్యుత్ ప్రజావాణిలో 706



ఫిర్యాదులు రాగా 600 పరిష్కరించామని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు , మీటర్ల సమస్యలు , విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు , క్యాటగిరి మార్పు , పేరు మార్పు ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు. అలాగే వారితో సత్సంబంధాలు మరింత మెరుగు పడుతాయన్నారు. సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ ,ఈఆర్వో,సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీసులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో, అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమన్ని పటిష్ట పరిచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి విద్యుత్ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్ ప్రజావాణి వినియోగదారులకు మరింత చేరువలో అయ్యి వారితో మమేకమై ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని వివరించారు.

# ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సోమవారం ప్రపంచ నర్సుల దినోత్సవ వేడుకలను ప్రభుత్వ నర్సింగ్ అధికారులు, టిఎన్జివో ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, 30 మంది అధికారులు.సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రవికిరణ్, జిల్లా కార్యదర్శి సృజన్ కుమార్, దామోదర్, రాజేందర్,




శేఖర్, సుబ్బయ్య, సుమన్ తదితరులుపాల్గొన్నారు.

**మోతె అర్బన్ హెల్త్ సెంటర్లో....**

జగిత్యాల పట్టణంలోని మోతె అర్బన్ హెల్త్ సెంటర్లో ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. స్వాతి లక్ష్మణ్ నర్సులతో కలసి కేకు కట్ చేసి ప్రపంచ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు సృజన్ కుమార్, సంఘశీల, మధుకర్, దివ్యభారతి, సురేష్ నాయక్, ఏఎన్ఎంలు శిరీష. పద్మ, జ్యోతి, నాగరాణి, ఉజ్వల, భారతి, రాధిక, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని

# మున్సిపల్ కార్మికులచే పోస్టర్ విడుదల

**చురకలు ప్రతినిధి కోరుట్ల మే,12 :** ఏఐటియుసి జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్మిక వర్గ శ్రేణుల్ని కోరారు. సోమవారం రోజున కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేశారు అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రెండుసార్లు వచ్చిన తర్వాత స్వాతంత్రంకు ముందు సాధించుకున్న 44 చట్టాలను కార్పొరేట్ శక్తులకు




అనుకూలంగా నాలుగు కోడలుగా విభజించి వారికి అనుకూలంగా వివరిస్తున్నారు ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలజీవోను మార్చి పెంపుదల చేసే విధానం అమలు చేయకుండా ఎనిమిది గంటలకు బదులు 12 గంటల విధానాన్ని ముందుకు తీసుకు వస్తుందన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈపీఎఫ్ పథకం కింద రిటైర్మెంట్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించడం జరిగిందని అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ యూనియన్లు ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీ సిఐటియు హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు బిఆర్ టి య ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్లు ఇచ్చిన పిలుపును దేశవ్యాప్తంగా కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులతో పాటు ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అమాలి కార్మికులు కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లతో పాటు జిల్లా కేంద్రంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదుపరి సమ్మె నోటీస్ మున్సిపల్ కమిషనర్ కి అందజేశారు

# ఆర్.జి-3 ఏరియాలో పర్యటించిన సి.ఎం.వో

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 12 :** సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సోమవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా రామగుండం-3 ఏరియాలో



పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయంనందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు స్థానిక డిస్పెన్సరీనీ సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా

# దరఖాస్తులు పరిష్కరించాలి



**-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 12 :** ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి,వారి సమస్యలకు సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు,మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేడిసిసిబి బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 12 :** కేడీసీసీబీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు.సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నూతన భవనంను వారు ప్రారంభించి మాట్లాడుతూ కేడిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు,వ్యాపారస్తులకు,విద్యార్థులకు, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి వివిధ రకాల రుణాలు అందిస్తున్నామని, ఈ అవకాశంను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, బ్యాంక్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సత్యనారాయణ రావు, సహకార సంఘం చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి, బద్దం అంజిరెడ్డి, నేరెళ్ల మోహన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ తక్కల్ల నరేష్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సహకార సంఘల పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, రాయికల్, మే12 :** రాయికల్ మండలం కేంద్రంలోని 3 వార్డు తుర్కాశినగర్ లో పైపు లైన్ సరిగా లేక నీటి సమస్య ఉండటం ఆ సమస్యని స్థానికులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వాటర్ ట్యాంక్,పైపు లైన్ పరిశీలించి నీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం జీవన్ రెడ్డి స్థానికులతో మాట్లాడుతూ కాలనీలో అందుబాటులో ఉన్న మరో ట్యాంకర్ ను శుభ్రపరిచి అందుబాటులోకి తీసుకొస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్, అశోక్,శివ, గోరేమియ్య,కాసిం, ఇబ్రహీం, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.